నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
మంగళవారం | జనవరి 02, 2024 | www.navatelangana.com

అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణకు ప్రత్యేక ఏర్పాట్లు



నవతెలంగాణ-బాల్కొండ

ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా దరఖాస్తుల స్వీకరణకు బాల్కొండ గ్రామపంచాయతీ వద్ద ప్రత్యేక గ్రామసభ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎంపీడీవో సంతోష్ కుమార్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ అభయహస్తం పథకాల దరఖాస్తుల స్వీకరణకు గ్రామంలో మూడు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అందులో భాగంగా ఎంపీడీవో కార్యాలయం, గ్రామపంచాయతీ కార్యాలయం, పోచమ్మ గల్లీలోని మహాలక్ష్మి మందిరం వద్ద కేంద్రాలను సిద్ధం చేసి అక్కడ 32 ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బాల్కొండ గ్రామస్తులు ఈ మూడు కేంద్రాల వద్ద ఎక్కడైనా దరఖాస్తు చేసుకోవచ్చని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

- సకాలంలో చికిత్స అందించిన 108 సిబ్బంది



నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని మామిడిపల్లి నుండి అర్గుల్ వెళ్లే రోడ్డుపై ముందు వెళ్తున్న లారీ సడన్ బ్రేక్ వేయడంతో దాని వెనకాల ఉన్న అశోక్ లేలాండ్ కమర్షియల్ వెహికల్ ఢీకొనడంతో సోమవారం ఉదయం ఇద్దరికి గాయాలయ్యాయి. నవాజ్ అనే వ్యక్తి అందులో ఇరుక్కోవడంతో కుడి కాలు విరిగింది. 45నిమిషాల పాటు శ్రమించి బయటకు తీసి ప్రథమ చికిత్స అందించి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. 108సిబ్బంది కి సమాచారం అందించడంతో ప్రథమ చికిత్స అందించి జిల్లా కేంద్రానికి తరలించినట్టు గణేష్, తిరుమలేశు తెలిపారు.



నవతెలంగాణ డైరీ ఆవిష్కరిస్తున్న కలెక్టర్

ప్రజాసమస్యలు గుర్తించాలి

- ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణలో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు

నవతెలంగాణ-కంఠేశ్వర్

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అదే విధంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి వాటిని పరిష్కరించే విధంగా చొరవ తనవంతు పాత్ర పోషించాలని నిజామాబాద్ కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు సూచించారు. నవతెలంగాణ దినపత్రిక 2024వ సంవత్సర క్యాలెండర్‌ను కలెక్టర్ తన క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సరం సందర్భంగా నవతెలంగాణ పత్రిక పాఠకులకు, విలేకరులకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు.



నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న అదనపు డీసీపీ

నూతన సంవత్సరంలో..

జిల్లా మరింత పురోగతి సాధించాలి

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు
- ఐడీఓసీలో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నూతన సంవత్సరంలో నిజామాబాద్ జిల్లా అన్ని రంగాల్లో మరింత పురోగతి సాధించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆకాంక్షించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సోమవారం న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా పాలనాధికారి రాజీవ్ గాంధీ హనుమంతు ముందుగా న్యూ ఇయర్ కేక్ కట్ చేసి సంబరాలకు శ్రీకారం చుట్టారు. అధికారులు, అనధికార ప్రముఖులు, రాజకీయ నాయకులు, వివిధ సంఘాల బాధ్యులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు తదితరులు జిల్లా కలెక్టర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డి, ఆయా శాఖలకు చెందిన జిల్లా అధికారులు కలెక్టర్ ను కలిసి న్యూ ఇయర్ విషెస్ తెలిపారు. నూతన సంవత్సర సంబరాలతో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఉత్సాహభరిత వాతావరణం కనిపించింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాటా్లడుతూ, జిల్లా ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు ప్రకటించారు. ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని, అనుకున్న కార్యక్రమాలన్నీ విజయవంతం కావాలని, పంటలు సమృద్ధిగా పండి రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని మనసారా కోరుకుంటున్నానని అన్నారు. ప్రభుత్వ సంక్షేమాభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, జిల్లాను మరింత సుసంపన్నం చేసేందుకు కలిసికట్టుగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో జెడ్పి సీఈఓ గోవింద్, డీఆర్డీఓ చందర్, ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, వినోద్ కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, ఆయా శాఖల జిల్లా అధికారులు సింహాచలం, జయసుధ, యోహాన్, రమేష్, డాక్టర్ సుదర్శన్, రవీందర్, వాజిద్ హుస్సేన్ తదితరులు ఉన్నారు. అలాగే టీఎన్జీఓల సంఘం జిల్లా అధ్యక్షుడు కిషన్, పెన్షనర్ల సంఘం ప్రతినిధులు, సీనియర్ సిటిజన్స్ సంఘం ప్రతినిధులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, తాహెర్ బిన్ హందాన్ నేతృత్వంలో ఆఫీసర్స్ క్లబ్ కార్యవర్గం, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు ఆంజనేయులు, తోట రాజశేఖర్, బాపూజీ వచనాలయం కమిటీకి చెందిన భక్తవత్సలం తదితరులు కలెక్టర్ ను కలిసి న్యూ ఇయర్ గ్రీటింగ్స్ తెలిపారు. స్నేహ సొసైటీ చిన్నారులతో కలిసి కలెక్టర్ ప్రత్యేకంగా కేక్ కట్ చేసి వారికి తినిపించారు. స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి, లయన్స్ క్లబ్, ఛాంబర్ ఆఫ్ కామర్స్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ తదితర సంఘాల ప్రతినిధులు కలెక్టర్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతుకు బుక్స్ అందజేస్తున్న పలువురు

విద్యార్థులకు దుప్పట్లు, నోట్ బుక్కులు అందజేత

కాగా, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసేందుకు వచ్చిన అధికార, అనధికార ప్రముఖులు, వివిధ సంఘాల ప్రతినిధులు అందించిన దుప్పట్లు, నోట్ బుక్కులను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు స్వీకరించి, వాటిని సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు అందజేశారు. పూల బొకేలకు బదులుగా పేద విద్యార్థులకు అందించేందుకు వీలుగా బ్లాంకెట్లు, నోట్ బుక్కులు తేవాలని జిల్లా కలెక్టర్ చేసిన విజ్ఞప్తికి విశేష స్పందన లభించింది. పాలనాధికారిని కలిసేందుకు వచ్చిన వారందరు పెద్ద ఎత్తున దుప్పట్లు, నోట్ బుక్కులు తీసుకురాగా, కలెక్టర్ వాటిని విద్యార్థులకు పంపిణీ చేయాల్సిందిగా ఆదేశిస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ తదితర సంక్షేమ శాఖల అధికారులకు అందజేశారు. నూతన సంవత్సరం సందర్భంగా విద్యార్థులకు తోడ్పాటును అందించిన వారందరికీ జిల్లా యంత్రాంగం తరపున కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. కలెక్టర్ తీసుకున్న ఈ నిర్ణయం వల్ల వసతి గృహాల విద్యార్థులకు ఎంతో మేలు చేకూరుతుందని, ప్రత్యేకించి ప్రస్తుత చలికాలం బారి నుండి కాపాడుకునేందుకు దుప్పట్లు ఉపయుక్తంగా నిలుస్తాయని పలువురు హర్షం వెలిబుచ్చారు.



వేడుకల్లో విషాదం

- బీఆర్ఎస్ కార్యకర్తల దాడిలో కాంగ్రెస్ నేత మృతి



నవతెలంగాణ-నసురుల్లాబాద్

నూతన సంవత్సర వేడుకలు నసురుల్లాబాద్ మండలం నాచుపల్లిలో తీవ్ర విషాదాన్ని నింపాయి. అర్ధరాత్రి వరకు ఆనందోత్సాహాలతో వేడుకలు నిర్వహించుకున్న గ్రామ కాంగ్రెస్ సీనియర్ నేత సాదుల రాములు (40) అనే వ్యక్తి బీఆర్ఎస్ నాయకుల దాడిలో హత్యకు గురి కావడంతో గ్రామాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వివరాల్లోకి వెళ్తే.. బాన్సువాడ డివిజన్ నసురుల్లాబాద్ మండలం నాచుపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి నూతన సంవత్సర వేడుకలు జరుగుతుండగా కాంగ్రెస్ కార్యకర్తలు, బీఆర్ఎస్ కార్యకర్తలు ఇరువురు ఒకే చోట విందు చేసుకున్నారు. వారి వారి పార్టీల పాటలు పెట్టి డ్యాన్స్ చేస్తుండగా బిఆర్ఎస్ నాయకులు జోక్యం చేసుకొని కాంగ్రెస్ పాటలు పెట్టవద్దని డిమాండ్ చేయడంతో ఇరువురి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ విషయం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత సాదుల రాములుకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకొని ఇరువురి శాంతింప చేసే సమయంలో గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకులపై దాడి చేయడంతో రాములు అక్కడికక్కడే సొమ్మసిల్లి పడిపోయాడు. చికిత్స నిమిత్తం బాన్సువాడ ఆస్పత్రికి తరలిస్తుండగా అప్పటికే మృతిచెందాడు. దీంతో గ్రామంలో ఒక్కసారిగా విషాదచాయలు అలుముకున్నాయి. ఈ విషయం పోలీసులకు సమాచారం తెలియడంతో గ్రామంలో భారీ బందోబస్తు నిర్వహించారు. నలుగురు ఎస్సైలు ఒక సీఐ పోలీస్ సిబ్బందితో గ్రామంలో గట్టి బందోబస్తు నిర్వహించారు. శవ పంచానామాకు సహకరించాలని పోలీసులు కోరినా.. న్యాయం జరిగే వరకూ శవ పంచాంగం చేసి లేదని గ్రామస్తులు పట్టుబట్టారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పెద్ద ఎత్తున ప్రజలు నిరసన వ్యక్తం చేశారు. హత్య చేసిన వారిని వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. బాన్సువాడ బీర్కూర్, నసురుల్లాబాద్ వివిధ ప్రాంతాల నుంచి భారీగా కాంగ్రెస్ కార్యకర్తలు తరలివచ్చారు. భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు బాన్సువాడ సిఐ మురళి, నసురుల్లాబాద్ ఎస్ఐ లావణ్య తెలిపారు.

ప్రాణం తీసిన వివాహేతరబంధం

- ప్రాణమిత్రుడిని హత్య చేసిన వ్యక్తి



రాకేశ్ (ఫైల్)

నవతెలంగాణ-మోర్తాడ్

వివాహేతర సంబంధం వ్యక్తి హత్యకు దారి తీసింది. తన భార్యతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడనే నెపంతో తన చిన్ననాటి ప్రాణస్నేహితుడిని హత్య చేశాడో వ్యక్తి. ఈ విషాదకర ఘటన నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసుల వివరాల ప్రకారం.. తెడ్డు సూర్య ప్రేమ వివాహం చేసుకోగా తన భార్యను ఇంటి వద్ద ఉంచి ఆయన ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశానికి వెళ్లాడు. ఇంటి వద్ద ఏమైనా అవసరాలకు తన స్నేహితుడైన రాకేశ్(24) ను సహాయం చేయమని సూచించాడు. ఇటీవల గల్ఫ్ నుంచి వచ్చిన సూర్య.. తన భార్యతో రాకేశ్ వివాహేతర సంబంధం నెరుపుతున్నాడని తెలుసుకున్నాడు. దీంతో కొన్ని రోజులుగా గొడవలు చోటుచేసుకున్నా యి. ఈ క్రమంలో సోమవారం ఉదయం సూర్య తన స్నేహితుడు రాకేష్ ఇంటికి వెళ్లి కత్తితో దాడి చేశాడు. తీవ్ర గాయాలపాలైన రాకేష్‌ను స్థానిక ఆస్పత్రిక తరలించగా.. పరిస్థితి విషమించి మృతిచెందాడు. హత్యకు పాల్పడిన సూర్య పారిపోగా సూర్య కుటుంబ సభ్యులు ఇంటికి తాళాలు వేసి ఊరు నుండి వెళ్లిపోయారు.

నిందితుడి ఇంటికి నిప్పు

అయితే నిందితుడి ఇంటి ఎదుట రాకేష్ కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇంటికి నిప్పంటించారు. విషయం తెలుసుకున్న పోలీసులు స్థానికులు మంటలను ఆర్పివేశారు. బాధిత కుటుంబీకులను సముదాయించే ప్రయత్నం చేసినా వారు ఆందోళన విరమించలేదు. ప్రస్తుతం నిందితుడు పోలీసులు అదుపులో ఉన్నట్టు తెలిసింది. రాత్రి ఆరు గంటలైనా వారి ఆందోళన కొనసాగుతూనే ఉంది. నిందితుడిని తమకే అప్పగించాలన నినాదాలు చేస్తున్నారు.



మృతి చెందిన రాకేశ్

మెగా డీఎస్సీ ప్రకటన హర్షణీయం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మెగా డీఎస్సీ వేసి టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని ప్రకటించడం హర్షనీమైన విషయమని కమ్మర్ పల్లి నిరుద్యోగ అభ్యర్థులు కమలాకర్, అన్వేష్, మహేంద్రపాల్, కృష్ణ చైతన్య, సచిన్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మెగా డీఎస్సీనీ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులతో సంబంధం లేకుండా నోటిఫికేషన్ ఇవ్వాలని కోరారు. పార్లమెంట్ స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నందున కాలయాపన జరిగే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వాటికి సంబంధం లేకుండా తెలంగాణ ప్రభుత్వం వెంటనే మెగా డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ ఖాళీలను భర్తీచేయాలని ముఖ్యమంత్రికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఉదయ్ పాల్, శ్రీధర్, పవన్, దశరథం, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

షరతులు లేకుండా ఆరు గ్యారంటీ పథకాలను అందించాలి

- సీపీఐ(ఎం) మాజీ జిల్లా కార్యదర్శి పెద్ది వెంకట్‌రాములు

నవతెలంగాణ-ఆర్మూర్

ఎలాంటి షరతులు లేకుండా దరఖాస్తు పెట్టుకున్న ప్రతి ఒక్కరికి అర్హులైన వాళ్లందరికీ కూడా ఆర్ గ్యారంటీలు అందించాలని సీపీఐ(ఎం) మాజీ జిల్లా కార్యదర్శి పెద్ది వెంకట్ రాములు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని శాస్త్రి నగర్‌లోగల పార్టీ కార్యాలయంలో ఏరియా కమిటీ సమావేశం కొండ గంగాధర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా పెద్ది వెంకట్ రాములు, డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేశ్ మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీలు ప్రజలకు అందించడం హర్షించదగిన విషయం అని అన్నారు. కానీ నిబంధలతో పేదలకు 6 గ్యారెంటీలను అందకుండా ఉండే అవకాశం ఉంటుందని అన్నారు. సర్వే నిర్వహించి పేదలందరికీ లబ్ది చేకూర్చే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. రేషన్ కార్డులు ఉన్న వాటిని కూడా సర్వే చేసి నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లను ఇల్లు లేని పేదలను గుర్తించి కాలయాపన చేయకుండా గత ప్రభుత్వ మాదిరిగా కాకుండా వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సభ్యులు కూతాడి ఎల్లయ్య, సాయిలు, భామండ్ల రవి. టీ భూమన్న, సదమస్తుల అశోక్, యుద్దాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పెద్ది వెంకట్‌రాములు

యూనిఫామ్ కుట్టేందుకు

సీల్డ్ కొటేషన్‌ల ఆహ్వానం

- ఈ నెల 8 చివరి గడువు : రీజినల్ కో ఆర్డినేటర్ టి.సంపత్ కుమార్



నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్ వాయి మండలంలోని మాక్లూర్ తండా వద్ద గల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ కో-ఎడ్యుకేషన్ పాఠశాలలో బాలుర, బాలికల యూనిఫామ్ కుట్టేందుకు ఆసక్తిగల దర్జీల నుండి సీల్డ్ కొటేషన్‌లు స్వీకరిస్తున్నట్లు గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ప్రాంతీయ సమన్వయకర్త టి.సంపత్ కుమార్ సోమవారం తెలిపారు. ఆసక్తిగల వ్యక్తులు లేదా సంస్థలు వచ్చే నెల 8 వ తేదీ లోపు ఇందల్‌వాయిలోని ఈఎంఆర్ఎస్, పాఠశాలలో ప్రిన్సిపల్‌కు సీల్డ్ కొటేషన్‌లు సమర్పించుకోవాలని ఆయన సూచించారు. నియమ నిబంధనల అనుసారం యూనిఫామ్ లు కుట్టివ్వాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలోని కమిటీ ద్వారా టెండర్ ఎంపిక ప్రక్రియ పూర్తి చేస్తామని పేర్కొన్నారు. టెండర్ ఫారంల కోసం ఇందల్ వాయి ఏకలవ్య పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ ఫోన్ నెంబర్ 8501913274 ను సంప్రదించాలని సూచించారు.

వసూల్ ఫుల్..

సౌకర్యాలు నిల్

- సంతలో మేకలు, గొర్రెలపై అదనంగా డబ్బులు వసూలు
- సౌకర్యాలు కల్పించడంలో విఫలం
- మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ కరువు
- నష్టపోతున్న వినియోగదారులు
- మున్సిపల్ నిర్వహణలో రాజకీయ నాయకుల జోక్యం?





నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రతి గురువారం మేకల, గొర్రెల సంత జరుగుతుంది. దీంట్లో తై బజార్ నిర్వాహకులు వారి ఇష్టం వచ్చినట్లుగా డబ్బులు వసూలు చేస్తున్నట్టు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. అక్కడ ఎలాంటి వసతులు కల్పించకున్నా డబ్బులు మాత్రం రెట్టింపు వసూలు చేస్తున్నట్టు అక్కడికి వచ్చిన వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మేకల్ని గొర్రెల్ని కొన్న తర్వాత నిర్వాహకులు వారిని ఆపి మున్సిపల్ ఆర్డర్ కాపీ ప్రకారము ఒక గొర్రెకు 25 రూపాయలు వసూలు చేయవలసి ఉండగా రూ. 50 రూపాయలు వసూలు చేస్తున్నట్టు సమాచారం. మున్సిపల్ అధికారులు మాత్రం వారు తై బజార్ వేలం వేసింది మొదలు తిరిగి తై బజార్ నిర్వాహకులు అంగడి అక్కడ ఎలా నిర్వహిస్తున్నారు. గొర్రెలకు, మేకలకు తాగేందుకు నీరు ఉంచుతున్నారా లేదా, అక్కడికి వచ్చిన వారికి నీడ సౌకర్యం కల్పిస్తున్నారా లేదా అనేవి ఏవి చూడకుండానే కార్యాలయాలకు పరిమితం అవుతున్నారని పనులు చెల్లించే ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కామారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రతి గురువారం గొర్రెమేకల సంత నిర్వహిస్తుంటారు. జిల్లా కేంద్రం కావడంతో చుట్టుపక్కల గ్రామాలతో పాటు పలు గాంధారి, లింగంపేట్, తాడ్వాయి, బీబీపేట్, దోమకొండ, మాచారెడ్డి తదితర మండలాల నుంచి జీవాలను ఇక్కడికి తీసుకొస్తుంటారు. ప్రతి వారం సుమారు 1000 జీవాల వరకు క్రయ విక్రయాలు జోరుగా సాగుతుంటాయి. అయితే సంత నిర్వహణ వేలం దక్కించుకున్న వారు.. మూగజీవాలకు కనీసం తాగునీటి సౌకర్యం కూడా కల్పించడకుండా.. వసూలు చేసే దానికంటే అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నట్టు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

ఒక వారం మేకలకు, గొర్రెలకు నీటిని అందుబాటులో పెడితే మరో వారం నీటిని అందుబాటులో పెట్టడం లేదని లేదని సంతకు వచ్చేవారు పేర్కొంటున్నారు. మేకలను, గొర్రెలను అమ్మకానికి వచ్చిన వారు కొనకాడానికి వచ్చిన వారు సైతం వారు వేచి ఉండడానికి నీడ సైతం కల్పించడం లేదు. అయితే టెండర్ సమయంలో 4.50 లక్షలకు ఒకరు సంత వేలం దక్కించుకోగా.. ఓ ప్రముఖ రాజకీయ నాయకుడు చక్రం తిప్పి.. దానిని 3.50 లక్షలకే దక్కించుకోవడం గమనార్హం. తన అనుచరులకు ఇప్పించి సంత ఆయన కనుసన్నలో జరుగుతుందని ప్రచారంలో ఉంది.

ప్రైవేటు స్థలంలో అంగడి నిర్వహణ

మున్సిపల్ ఆధ్వర్యంలో జరిగే ఈ అంగడి మున్సిపల్ స్థలంలో జరగవలసి ఉండగా కామారెడ్డి కొత్త బస్టాండ్ దగ్గరలో గల సిఎస్ఐ చర్చి స్థలంలో ఈ అంగడి నిర్వహిస్తున్నారు. ఏది ఎక్కడ నిర్వహించాలో ఆ విధంగా నిర్వహించాల్సి ఉండగా.. మున్సిపల్ అధికారులు ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నట్టు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

ఆర్డర్ కాపీ అడుగుతే చూపించని అధికారులు

కామారెడ్డి మున్సిపల్ నిర్వహణ తీరు వివాదాస్పందానికి దారి తీసేదిగా ఉంది. కొందరు రాజకీయ నాయకుల (కౌన్సిలర్ల) చేతిలో ఉందని విమర్శలు ఉన్నాయి. సదరు రాజకీయ నాయకులు చెప్పిన తీరుగా నిర్వహిస్తున్నారు. జీవాలకు తీసుకోవాల్సిన డబ్బులు వసూలుపై మున్సిపల్ నుంచి ఆర్డర్ కాపీ ప్రకారం రూ. 25 వసూలు చేయాల్సి ఉండగా.. అంతకు మించి వసూలు చేస్తున్నారు. ఈ విషయమై మున్సిపల్ అధికారులను ఆర్డర్ కాపీ ఇవ్వాలని కోరగా.. ఇచ్చేందుకు వెనకడుగు వేస్తున్నారు. సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేస్తూ దాటవేస్తున్నారు. ఒక వేళ దరఖాస్తు చేసుకున్నా.. కొన్ని నెలల పాటు ఇవ్వకుండా కార్యాలయానికి తిప్పిస్తున్నట్టు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

ఈ మధ్యకాలంలో కామారెడ్డి మున్సిపల్‌లో సఫాయి కార్మికులు ఎంతమంది ఉన్నారని వారు ఎక్కడెక్కడ పనులు చేస్తున్నారని సానిటరీ ఇన్స్‌పెక్టర్ ఫర్వేజ్‌ను వివరణ కోరగా సమాచారం చట్టం కింద అప్లై చేసుకోండి అని సమాచార చట్ట ప్రకారం అప్లై చేసుకుంటేనే సమాచారం ఇస్తామని సూచిస్తుండటం గమనార్హం. ఉన్నతాధికారులు స్పందించి సంతలో వసతులు కల్పించి, అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

పేదలకు పండ్లు, స్వీట్స్ పంపిణీ


పండ్లు, స్వీట్లు పంపిణీ చేస్తున్న హెల్పింగ్ హార్ట్స్ సభ్యులు

నవతెలంగాణ-సిరికొండ

నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ వారు డిచ్ పల్లి నిజామాబాద్ బస్ స్టాప్ రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో కూటికి లేని పేదవారికి పళ్లు, స్వీట్స్ దాదాపు 200 మందికి పంచారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ చైర్మన్ అయినాల శ్రీకాంత్ మాట్లాడుతూ పేదవారితో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఇలాంటి కార్యక్రమాలు చేయడం వల్ల పేదవారికి సహాయం చేసినట్టు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ మెంబర్స్ గంగాధర్, రాజేందర్, నవిన్, బాలరాజు, తిరుపతి పాల్గొన్నారు.

ఘనంగా మల్లన్న స్వామి కళ్యాణోత్సవం


మల్లన్న కల్యాణంలో పాల్గొన్న గ్రామస్తులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని బషీరాబాద్ గ్రామంలో సోమవారం శ్రీ మల్లన్న స్వామి, గొల్ల కేతమ్మ - బలిజ మెడల్లమ్మ కళ్యాణోత్సవం కన్నుల పండుగ నిర్వహించారు. గ్రామంలో నుండి మల్లన్న స్వామి ఆలయం వరకు మహిళలు మంగళ హారతులతో బోనాల ఊరేగింపు నిర్వహించారు. అనంతరం మల్లన్న స్వామి కళ్యాణం నిర్వహించారు. ఆలయం వద్ద భక్తులకు, గ్రామస్తులకు అన్న సంతర్పణ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు ముత్తెన్న కార్యదర్శి రాజు, చింటూ, బక్కన్న, శ్రీను, మహేష్, నడిపెన్న, వినోద్, సంపత్, మల్కన్న, అబ్బాస్, సాగర్, రాజన్న, చిన్నయ్య, గంగాధర్, ఆశన్న, కుల సంఘ సభ్యులు, గ్రామ ప్రజలు, దీక్ష స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

రూ.10 వేలు ఆర్థికసాయం అందజేత


ఆర్థికసాయం అందజేస్తున్న మాజీ ఎంపీపీ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబానికి రూ.10వేల ఆర్థికసాయాన్ని సోమవారం ధర్పల్లి మాజీ ఎంపీపీ, ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇమ్మడి గోపి ముదిరాజ్, సర్పంచ్ ఇమ్మడి లక్ష్మి గోపి ముదిరాజ్ అందజేశారు. ఇందల్‌వాయి మండలంలోని గౌరారం గ్రామానికి చెందిన నీరు పేద గుండ్ల నడ్పి సాయిలు అనారోగ్యంతో మృతి చెందారు. బాధిత కుటుంబానికి పరామర్శించి కొండంత ధైర్యాన్ని ఇచ్చారు. ఎప్పుడైనా ఏదైనా అవసరం అయినప్పుడు తనను సంప్రదించాలని తన వంతు సహాయ సహకారాలను అందజేస్తూ ఉంటానని ఇమ్మడి గోపి ముదిరాజ్ భరోసా కల్పించారు. ఆర్థిక సహాయం చేయడం పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు, గుండ్ల సంఘ సభ్యులు ఇమ్మడి గోపి ముదిరాజ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్, బొల్లారం తొగరి సాయిలు, గుండ్ల నరేష్, బొల్లారం చిన్న గంగారాం, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా మహేందర్ రెడ్డి



నవతెలంగాణ-బాల్కొండ

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ అధికారుల అసోసియేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా బాల్కొండ మండల వ్యవసాయ మండల అధికారి ఎస్.మహేందర్‌రెడ్డి ఎన్నికయ్యారు. హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం జరిగిన రాష్ట్ర కార్యవర్గ ఎన్నికల్లో జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉన్న ఏవో ను రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జిల్లాకు చెందిన ఉద్యోగికి రాష్ట్రస్థాయిలో పదవి రావడంపై జిల్లా వ్యవసాయ అధికారులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా వ్యవసాయ శాఖ అధికారుల కార్యవర్గం మహేందర్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధికారుల సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

అయ్యప్ప స్వాముల శోభాయాత్ర


శోభయాత్ర నిర్వహిస్తున్న స్వాములు

నవతెలంగాణ-మాక్లూర్

మండల కేంద్రంలోని హనుమాన్ మందిరం నుంచి కషా గుట్టపైకి అయప్ప స్వాములు, గ్రామస్థులు శోభాయాత్రను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అయ్యప్ప మాలాధారణ చేసిన స్వాములు శోభాయాత్రగా వెళ్లి గుట్టపై జెండాను ఎగురేశారు. ఈ జెండాను గత 18 ఏళ్లుగా ఎగురవేస్తున్నట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం జనవరి మొదటి తేదీన ఈకార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. అనంతరం దీక్ష చేశారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు రవికాంత్, సద్గురు, గంగారాం, ప్రభు, గ్రామస్థులు రమణారావు, జనార్దన్, సందీప్, కిరణ్, మహిళలు పాల్గొన్నారు.

ఏర్గట్లలో శివపార్వతుల కల్యాణం


కళ్యాణంలో పాల్గొన్న భక్తులు

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలకేంద్రంలోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శనివారం నుండి శివ మార్కండేయ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా సోమవారం శివపార్వతుల కల్యాణాన్ని పద్మశాలి సంఘ సభ్యులు ఘనంగా ర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. గ్రామప్రజలే గాక, చుట్టుపక్కల గ్రామాల వారు పెద్దఎత్తున పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న వేముల దంపతులు



నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

తమ పెళ్లిరోజు, నూతన సంవత్సర సందర్భంగా బాల్కొండ నియోజకవర్గం ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి సతి సమేతంగా సోమవారం జూబ్లీ హిల్స్ లోని టిటిడి వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, ఈ ఆంగ్ల నూతన సంవత్సరంలో ప్రతి ఇంటా శుభం జరగాలని ఆ స్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు.

కలెక్టర్‌ను కలిసిన అధికారులు, సంఘాల నాయకులు



కలెక్టర్‌ను కలిసిన సహకార కేంద్ర బ్యాంకు సిబ్బంది


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న బీసీ ఉపాధ్యాయ సంఘం సభ్యులు


కలెక్టర్‌ను కలిసిన రెడ్‌క్రాస్ సభ్యులు


కలెక్టర్‌ను కలిసిన ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి నాగభూషణం వందే జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, విద్యార్థులకు ఉపయోగపడే విధంగా నోట్ బుక్స్, పెన్నులు కలెక్టర్‌కు బ్యాంక్ తరపున అందజేశారు.

కంఠేశ్వర్: నూతన సంవత్సరం సందర్భంగా బిసి ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ కు నోటు పుస్తకాలు పెన్నులు అందజేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బిసి ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సం క్యాలెండర్ ను ఈనెల 12న బిసిటియు ఆధ్వర్యంలో నిర్వహించే సావిత్రి బాయి పూలే అవార్డ్ కార్యక్రమం 9వ వార్షికోత్సవం కు సంభందించిన కరపత్రాలను రాజీవ్ గాంధీ హనుమంతు, అడిషనల్ కలెక్టర్ యాదిరెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో బిసిటియు జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఆర్ గోపాలకృష్ణ, అసోసియేటడ్ అధ్యక్షులు ఎ మోహన్, డాక్టర్ డిఎల్ఎన్ స్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ. శంకర్, కార్యనిర్వాహక అధ్యక్షులు రవికుమార్, డిచ్ పల్లి మండలం బిసిటియు అధ్యక్షులు కొట్టాల రామకృష్ణ, మాక్లూర్ మండల బిసిటియు అధ్యక్షులు గంగోనె సంజీవ్, ఉపాధ్యక్షులు శ్యామ్ ప్రసాద్, విజయ్, బిసిటియు నాయకులు రమణ స్వామి, విజయ్ కుమార్,అంబటి నర్సయ్య, కరిపె రవింధర్ తదితరులు పాల్గొన్నారు.

కంఠేశ్వర్: రెడ్ క్రాస్ నిజామాబాద్ జిల్లా శాఖ వారు జిల్లా చైర్మన్ బుస్స ఆంజనేయులు అధ్యక్షతన జిల్లా పాలనాధికారిని, రెడ్ క్రాస్ ప్రెసిడెంట్ రాజీవ్ గాంధీ హన్మంతు ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోట రాజశేఖర్, కోశాధికారి కరిపె రవిందర్, సహాయ కార్యదర్శి పోచయ్య, ఈసి మెంబెర్ సూర్యనారాయణ, జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త డా.అబ్బాపూర్ రవీందర్, మోపాల్ మండల చైర్మన్ వెంకటేశ్వర్లు, పిఆర్ఓ బొద్దుల రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

కంఠేశ్వర్: ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు అలుక కిషన్ అధ్యక్షతన, నూతన సమీకృత కలెక్టర్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అడిషనల్ కలెక్టర్ యాదిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కలెక్టర్‌తో న్యూ ఇయర్ కేకును కట్ చేయించి, నోట్ బుక్స్ దుప్పట్లను అందజేశారు. అనంతరం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో అలుక కిషన్ మాట్లాడుతూ.. జిల్లా అధికారులకు, ఉద్యోగ మిత్రులకు జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన ప్రభుత్వంలో, ప్రతి ప్రభుత్వ అధికారి, ఉద్యోగి సంపూర్ణ సహాయ సహకారాలు అందించి బంగారు తెలంగాణ కోసం మా వంతు కృషి చేస్తామని హామీని ఇచ్చారు. కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, సహాధ్యక్షులు చిట్టి నారాయణ రెడ్డి, టీఎన్జీవో కేంద్ర సంఘ కార్యదర్శి పోల శ్రీనివాస్, రూరల్ యూనిట్ అధ్యక్షులు దినేష్ బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు విశాల్, ప్రమోద్, ప్రవీణ్, శ్రీహరి తదితరులు హాజరయ్యారు.

భీమాకోరేగావ్ అమరవీరుల స్ఫూర్తితో

బహుజన రాజ్యం కోసం ఉద్యమించాలి

- బిఎల్‌పి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్- దండి వెంకట్

నవతెలంగాణ-కంఠేశ్వర్



నినాదాలు చేస్తున్న నాయకులు

భీమాకిరేగావ్ అమరవీరుల స్ఫూర్తితో బహుజన శ్రామిక వర్గ ప్రజాస్వామ్య వ్యవస్థ కోసం ఉద్యమించాలని బహుజన లెఫ్ట్ పార్టీ–బిఎల్‌పి తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ పిలుపునిచ్చారు. సోమవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బిఎల్పీ జిల్లా కార్యాలయం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 1818కి పూర్వం మహారాష్ట్రలోని పీష్వా బ్రాహ్మణ ప్రభుత్వం బిసి, ఎస్సీ, ఎస్టీలపై అనేక దాష్టీకాలు చేసేవారని అన్నారు. దళితులు గ్రామాల్లోకి వేస్తే వారు నడిస్తే గ్రామం మైలవుతుందని మూతికి ముంత, ముడ్డికి చీపురు కట్టుకోవాలని చట్టం చేశారని తెలిపారు. మనిషిని మనిషిగా చూడని మనుధర్మ దోపిడి పీష్వా బ్రాహ్మణ ప్రభుత్వానికి వ్యతిరేకంగా 1818 జనవరి 1న మహారాష్ట్ర లోని భీమా కిరేగావ్ ప్రాంతంలో పీష్వా బ్రాహ్మణ ప్రభుత్వానికి చెందిన 20వేల మంది పదాతి దళాలు, 8 వేల మంది అశ్విక దళాలు ఒక వైపు, కేవలం 500 మంది మహార్ (బహుజన) సైన్యానికి మధ్య జరిగిన ముఖాముఖి యుద్ధంలో 28 వేల మంది పీష్వా బ్రాహ్మణ సైన్యాన్ని ఊచకోత కోసిన బహుజన శ్రామిక వర్గ ప్రజాస్వామ్య యుద్ధ వీరుల్లో 23 మంది యోధులు వీరమరణం పొందారని తెలిపారు. ఈ విషయాన్ని మహాత్మా జోతిబా పూలే లిఖిత పూర్వకంగా చరిత్రకు అందించడం వల్ల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రతి సంవత్సరం జనవరి 1న భీమాకిరేగావ్ వీరుల విజయ స్థూపం వద్ద నివాళులు అర్పించేవారని దండి వెంకట్ తెలిపారు. భీమాకోరేగావ్ అమరవీరుల స్ఫూర్తితో బహుజన శ్రామిక వర్గ ప్రజాస్వామ్య వ్యవస్థ నిర్మాణానికి పునాదులు వేయడమే వీరులకు నిజమైన నివాళులు అని అన్నారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆధిపత్య ఆర్థిక దోపిడి విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ సబ్బన లత, జిల్లా అధ్యక్షురాలు గీతాంజలి ప్రధాన కార్యదర్శి దండు జ్యోతి, బిఎల్ పి జిల్లా కన్వీనర్ కె.మధు, బిఎల్ టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. రాజేందర్, నగర అధ్యక్షులు టి.రాజు, బహుజన డెమోక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ జి.శ్రీమాన్, బిఎల్ టియు జిల్లా ఉపాధ్యక్షులు టి.రాజ్ కుమార్, నాయకులు గంగాధర్ గాయక్వాడ్ , నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

100 యూట్యూబ్‌లు ఉన్న

ప్రజాఆగ్రహానికి గురికాక తప్పదు



మాట్లాడుతున్న సుధాకర్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

32 యూట్యూబ్‌లు కాదు 100 యూట్యూబ్‌లు పెట్టిన ప్రజాగ్రహానికి గురికాక తప్పదని సిపిఐ జిల్లా కార్యదర్శి పి. సుధాకర్ అన్నారు. సోమవారం సిపిఐ జిల్లా కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్న ట్విట్టర్లో కేటీఆర్ కేసీఆర్ ప్రభుత్వం 32 కాలేజీలు ఏర్పాటు చేసే బదులు ఫేక్ ప్రచారాన్ని తిప్పుకొట్టేందుకు 32 యూట్యూబ్ ఛానల్ ను పెట్టాల్సింది అంటూ షేర్ చేయడం హాస్యాస్పదమన్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 32 మెడికల్ కళాశాలలు పెట్టినప్పటికీ అవసరమైన సిబ్బందిని నియమించలేదని, అరకొర సదుపాయాలతో మెడికల్ కళాశాలలు కొనసాగించారని అన్నారు. 32 యూట్యూబ్ ఛానళ్లు కాకుండా 100 యూట్యూబ్ ఛానల్ పెట్టిన కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు గత పది సంవత్సరాలుగా ఇచ్చిన హామీలు అమలు చేయలేదని, పది సంవత్సరాలు నైజాం కాల పద్ధతిలో పాలన కొనసాగించారని, కాబట్టే ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పలేదని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చని ఏ ప్రభుత్వమైనా ప్రజాగ్రహానికి గురికాక తప్పదని అన్నారు. ఈ ప్రెస్ మీట్‌లో సిపిఐ జిల్లా నాయకులు పి. రంజిత్, ఇమ్రాన్ ఆలీ మరియు ఆనంద్ పాల్గొన్నారు.

యువకుడికి ప్రాణం పోసిన పోలీసులు

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

నిజామాబాద్ రూరల్ మండలంలో కొత్త సంవత్సర వేడుకల బందోబస్తు నిమిత్తం పోలీసులు సోదాలు చేస్తున్న సమయంలో రాత్రి కొత్త సంవత్సరం స్టార్ట్ అయిన 12.30 గంటల సమయంలో ఒక వ్యక్తి ముబారక్ నగర్ నుండి నిజామాబాద్ వైపు వెళుతూ బైపాస్ చౌరస్తాకు దగ్గరలో సడన్‌గా ఓ వ్యక్తి బ్రేక్ వేసి పడిపోయాడు. అప్పుడు అక్కడ డ్యూటీలో ఉన్న పోలీస్ సిబ్బంది వెళ్లి చూడగా అపస్మారక స్థితిలో కనబడ్డాడు. వెంటనే స్పెషల్ పార్టీ కానిస్టేబుల్ సుంకరి గంగాధర్ స్పందించి ఆ వ్యక్తికి సిపిఆర్ చేసి ప్రాణాపాయ స్థితినుండి కాపాడాడు. ఈయువకుడు ముబారక్ నగర్‌కు చెందిన నీరడి రజినీకాంత్ అని తెలిసింది. అంబులెన్స్‌కోసం చూస్తుండగా నిజామాబాద్ రూరల్ ఎస్సై సిబ్బందితోపాటు ఆ వ్యక్తిని రూరల్ పెట్రోల్ కార్ వాహనంలో ఆసుపత్రికి తరలించి ప్రాణాలను కాపాడారు. ప్రాణాలు కాపాడిన పోలీస్ సిబ్బందిని డిసిపి జయరాం, ఏసిపి శ్రీ కిరణ్ కుమార్, మరియు సీఐ వెంకటనారాయణ అభినందించారు. వాహనాలు నడిపే వ్యక్తులు తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు.

సావిత్రిబాయి పూలే జయంతిని అధికారికంగా నిర్వహించాలి

- ఎస్ఎఫ్ఐ డిమాండ్

నవతెలంగాణ-కంఠేశ్వర్



సావిత్రిబాయి పూలే జయంతి ని అధికారికంగా నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నిజామాబాద్ నగర ఆఫీస్ బేరర్ సమావేశం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి పోషమైన మహేష్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన పోరాట కర్తవ్యాల మీద చర్చించామన్నారు. ఎస్ఎఫ్ఐ నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 3న సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా సెమినార్స్, వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సావిత్రిబాయి పూలే జయంతిని అధికారికంగా నిర్వహించి, మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. నూతన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధికి తీసుకోవలసిన, చేయవలసిన పనులను వేగవంతం చేయాలని అన్నారు. నిజామాబాద్ నగర విద్యార్థులకు, ప్రజలకు మరియు మీడియా మిత్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నగర అధ్యక్షుడు విశాల్, నగర ఆఫీస్ బేరర్స్ వేణు, గణేష్, దీపిక, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

పిప్రి చర్చిలో నూతన సంవత్సర సంబరాలు


కేక్ కట్ చేస్తున్న చిన్నారులు

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని పిప్రీ గ్రామంలోని ఎల్-షద్దాయి చర్చిలో సోమవారం సంవత్సర వేడుకలు, ప్రార్థనలు ఘనంగా జరిగాయి. పాస్టర్ జి శేఖర్ ఇడ్విన్ మాట్లాడుతూ- ఈ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ ఆనందంతో సంతోషంతో గడపాలని, ఏసుక్రీస్తు వారికి మంచి ఆలోచనలు మంచి మార్గాలు చూపాలని బోధించారు. ఆటపాటల నడుమ నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్నపిల్లలతో కలిసి కేక్ కట్ చేసి సంతోషాన్ని పంచుకున్నారు. 2024 సంవత్సర క్యాలెండర్‌ని పాస్టర్.జి శేఖర్ ఇడ్విన్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో బ్రదర్స్ మార్కు, చందు,చిన్నిప్రవీణ్, స్టీవెన్ రాజ్, మనోజ్, సుమన్, సుకుమార్, పాల్గొన్నారు.

చిచ్చర పిడుగు చిన్నారి బాస చైత్రకు

ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ అచీవర్ అవార్డు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

మూడేళ్ల అతి చిన్న వయసులోనే ఆ చిచ్చర పిడుగు స్కూలుకు వెళ్ళకుండానే ఇంట్లోనే ఉంటూ విషయ పరిజ్ఞానంపై పట్టు సాధించి అరుదైన ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ అచీవర్ అవార్డును సాధించింది. నిజామాబాద్ నగరంలోని స్థానిక గాయత్రినగర్‌కు చెందిన బాస ఎశ్రిత 17 జాతీయపండగలను, 12 జాతీయ గుర్తులను, 13 అంతరిక్ష వస్తువులను, 26 శరీరభాగాలను, 26 రకాల జంతువులను,22 రకాల కూరగాయలను, 21 పండ్లను, 13 రంగులను, 8 రకాల ఆకారాలు (ట్రైయాంగిల్, స్క్వేర్, సర్కిల్ గుర్తుపట్టడంతోపాటు 26 అల్ఫాబెట్స్ కి సంబంధించిన వస్తువుల పేర్లను 11 ఇంగ్లీష్ రైమ్స్ ని ధారాళంగా తడబడకుండా చెప్పేస్తుంది. ఈ పాప ప్రతిభను గుర్తించి ఐబిఆర్ సంస్థ ఇటీవల నిర్వహించిన కార్యక్రమంలో చైత్ర ధారాళంగా చెప్పిన వాటిని ఆమె ప్రతిభా పాటవాలను ప్రత్యక్షంగా చూసి ఇండియా బుక్ ఆఫ్ రికార్డు సంస్థ వారు ఆచీవర్ అవార్డును ప్రదానం చేశారు. ఇండియా బుక్ ఆఫ్ రికార్డు సంస్థ అనేది ఇండియాలోని ఆయా రాష్ట్రాల్లో గల అత్యుత్తమ వ్యక్తుల యొక్క ప్రతిభని గానీ లేదా ఒక సంస్థ సాధించిన ప్రగతిని గానీ భద్రపరచి భావితరాలకు స్ఫూర్తిని అందించేటువంటి సంస్థ. దీనిలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్ నగరంలోని గాయత్రి నగర్‌కు చెందిన బాస చైత్ర ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్‌లో స్థానం సంపాదించడం పట్ల పలువురు మేధావులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అచీవర్ అవార్డును అందుకోవడం అభినందనీయమంటూ పలువురు ప్రశంశలు కురిపిస్తున్నారు. చైత్రకు ఐబిఆర్‌లో స్థానం దక్కడంతో ఆమె తల్లిదండ్రులు బ్యాంక్ ఉద్యోగిని అన్నపూర్ణ, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సుశీల్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. తమ పాప ఇప్పటి వరకు స్కూల్ కూడా వెళ్లలేదని, ఇంట్లో ఉంటూ విషయ పరిజ్ఞానంపై పట్టు సాధించి అచీవర్ అవార్డును కైవసం చేసుకుందన్నారు.





మచ్చర్లలో వీక్షిత్ భారత్

నవతెలంగాణ-ఆర్మూర్

వీక్షిత్ భారత్ కార్యక్రమంలో ఆలూర్ మండలంలోని మచ్చర్లలో సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో అన్ని డిపార్ట్‌మెంట్ అధికారులు పాల్గొనటం లేదని అందువల్ల కేంద్రప్రభుత్వం ఇస్తున్న పథకాలు ప్రజలకు చేరలేక పోతున్నాయన్నారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ చర్య తీసుకోవాలని, మండల అధ్యక్షులు కొత్తూరు గంగాధర్ కోరారు. కార్యక్రమంలో నాయకులు పెద్దోళ్ల గంగారెడ్డి , అధికారులు పాల్గొన్నారు.

భీమా కోరేగావ్ అమరులకు ఘననివాళ్లు


నివాళులు అర్పిస్తున్న నాయకులు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో దళిత సంఘాల ఆధ్వర్యంలో సోమవారం భీమా కోరేగావ్ అమరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల వివక్ష చూపించిన పిష్వా రాజులపై మహార్ పోరాట యోధుల యుద్ధ విజయానికి చిహ్నమే భీమా కోరేగావ్ అని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికుల సంఘం నాయకులు పింజా అశోక్, దళిత సంఘాల నాయకులు కొక్కెర భూమన్న, మూగ ప్రభాకర్, జిజి రామ్, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేటలో బ్రిడ్జి మరమ్మతులు ప్రారంభం



నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

నాగిరెడ్డిపేట్ గ్రామంలో పోచారం ప్రధాన కాలువపై నిర్మించిన బ్రిడ్జి శిథిలావస్థకు చేరడంతో సోమవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశానుసారం నాగిరెడ్డిపేట్ కాంగ్రెస్ నాయకులు బ్రిడ్జి మరమ్మతు పనులను ప్రారంభించినట్లు వారు పేర్కొన్నారు.. గత చాలా సంవత్సరాలుగా బ్రిడ్జి శిథిలావస్థకు చేరి గ్రామస్తులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, పెద్ద వాహనాల రాకపోకలు ఇబ్బందిగా మారడంతో బ్రిడ్జ్ నిర్మాణం వెడల్పు చేయడానికి మరమ్మతులు ప్రారంభించినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బోయిన విట్టల్, కోఆప్షన్ సభ్యులు షాహిద్ పాషా, కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్, ఇమామ్, కిషన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఫారుక్‌సాబ్, మన్నె వెంకటి, విక్రమ్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కామారెడ్డి
మంగళవారం | జనవరి 02, 2024 | www.navatelangana.com

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి



నవతెలంగాణ-నిజాంసాగర్

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతిచెందాడు. ఈ ఘటన మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామ శివారులోని జాతీయ రహదారి 161పై సోమవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన లాలయ్య (65) అనే వ్యక్తి తన మనవడు జ్ఞానుతో కలిసి తమ టీవీఎస్ వాహనంపై పిట్లం మండల కేంద్రానికి బయలుదేరారు. అదే సమయంలో హైదరాబాద్ నుంచి వస్తున్న కారు అతివేగంగా వచ్చి లాలయ్య వాహనాన్ని బలంగా ఢీకొట్టడంతో లాలయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. మనవడు జ్ఞానుకు తీవ్ర గాయాలు కాగా.. అతడిని జాతీయ రహదారి అంబులెన్స్‌లో సంగారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న లాలయ్య భార్య ఘటనా స్థలానికి వచ్చి బోరున విలపించింది. రోడ్డు ప్రమాదం జరిగిన స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అధికారులు చక్కగా పనిచేసి ప్రజల మన్ననలు పొందాలి

- ఎమ్మెల్యే లక్ష్మికాంతారావు
- జుక్కల్‌లో విజయోత్సవ ర్యాలీ

నవతెలంగాణ-జుక్కల్

అధికారులు చక్కగా పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని ఎమ్మెల్యే లక్ష్మికాంతారావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అంతకుముందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రజా సదస్సులో సభలో పార్టీ కార్యకర్తలనుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. అధికారులు ఒళ్లు దగ్గర పెట్టుకుని పనిచేయాలని, ప్రజలకు సేవ చేసి మన్ననలను పొందాలని అన్నారు. నేను గెలిస్తే తన ప్రత్యర్థి కనీసం ఓటమిని గౌరవించుకోవడం మానేసి నా సర్టిఫికెట్ల గురించి ఆరాతీస్తున్నారు. నా దగ్గరికి వస్తే నా ఒరిజినల్ సర్టిఫికెట్లు చూయిస్తా.నని స్పష్టం చేశారు. తాను జుక్కల్ క్యాంపు కార్యాలయంలో అందుబాటులో ఉండి సేవ చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలు భయపడవద్దని, తానున్నానని భరోసా కల్పించారు. కాంగ్రెస్ మండల నాయకులు, సర్పంచ్ రమేష్ దేశాయి, లక్షెట్టి సాయిలు, సంజీవ్ పటేల్, గౌళే యాదు, దేవిదాస్, వినోద్, మాజీ జడ్పిటిసి మద్నూర్ సాహెబ్ రావ్, నాయకులు సోపూర్ శివాజీ పటేల్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మికాంతారావు



సభకు హాజరైన నాయకులు, కార్యకర్తలు

జాతీయస్థాయి కరాటే పోటీలలో పతకాలు సాధించిన విద్యార్థులు



కరాటేలో మెడల్స్ సాధించిన విద్యార్థులు



కరాటేలో సిల్వర్ మెడల్ సాధించిన తేజస్విని

నవతెలంగాణ-బోధన్

హైదరాబాద్‌లోని బండ్లగూడలో షోటోన్ కరాటే అండ్ కుంగ్ వు అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన జాతీయస్థాయి కరాటే పోటీలలో బోధన్‌కు చెందిన పదిమంది విద్యార్థులు పతకాలు సాధించారు. స్పారిన్ విభాగంలో హనుమంతుశుభం గోల్డ్ మెడల్, నిఖిల్ సిల్వర్ మెడల్, విష్ణు సిల్వర్ మెడల్, పూర్ణచందర్ సిల్వర్ మెడల్ సాధించారు. మహిళల కట్ ఆఫ్ విభాగంలో పల్లవి గోల్డ్ మెడల్, బీటెక్ విద్యార్థిని లింబూరి తేజస్విని సిల్వర్ మెడల్, కృషిత సిల్వర్ మెడల్, కృత్తిక బ్రౌంజ్ మెడల్, చిల్డ్రన్ విభాగంలో కటాస్‌లో నితిన్ గోల్డ్ మెడల్, సాకేత్ సిల్వర్ మెడల్ సాధించారు. కరాటే పోటీల్లో పతకాలు సాధించిన విద్యార్థులకు కరాటే మాస్టర్లు పల్లవి, షేక్ ఖయ్యుం అభినందించారు.

సందడి తగ్గిన న్యూ ఇయర్ వేడుకలు

నవతెలంగాణ-బోధన్

ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న అర్ధరాత్రి నిర్వహించే కొత్త సంవత్సర వేడుకలు ఘనంగా జరిగేవి. యువకులు, మందుబాబులు 31 నాడు రాత్రి దావత్‌ల పేరుతో మద్యం, మాంసాహారం తీసుకుంటూ సందడి చేసేవారు. కానీ ఈ సంవత్సరం పోలీసుల నిబంధనల మేరకు కొత్త సంవత్సర వేడుకల హంగామా చాలా వరకు తగ్గింది. గతంలో అర్ధరాత్రి దాటినా దాబా హెూటళ్లలో మద్యం బాబుల హంగామా కనిపించేది. కానీ ఆదివారం రాత్రి దాబా హోటళ్లలో సందడి కనబడలేదు. పోలీసులు ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. బోధన్ రూరల్ పరిధిలో ఎలాంటి కేసులు నమోదు కాలేదని రూరల్ ఎస్సై నాగనాథ్ తెలిపారు. బోధన్ పట్టణంలో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో మూడు కేసులు మాత్రమే నమోదు చేసినట్టు పట్టణ సీఐ వీరయ్య తెలిపారు. బోధన్ పట్టణంలో ఆదివారం రాత్రి వేళ కత్తితో సంచరించే ఓ వ్యక్తిని పట్టణ పోలీసులు అదుపులో తీసుకున్నారు. మందు బాబులు కొత్త సంవత్సరం పేరుతో దావతులు చేసుకున్న వారి రహస్య ప్రాంతాలకే పరిమితమవడం గమనార్హం.

షిరిడీ సాయిబాబా ఆలయానికి భక్తులు

నవతెలంగాణ-మద్నూర్



ఆలయం వద్ద భక్తులు

మండల కేంద్రానికి చెందిన యువభక్తులు మహారాష్ట్రలోని షిరిడీ సాయిబాబా ఆలయానికి పాదయాత్ర ద్వారా సోమవారం బయలుదేరారు. బయలుదేరిన భక్తులను రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎస్.గంగారం, కె.రామారావు కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు.

బాన్సువాడ నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

నవతెలంగాణ-వర్ని

బాన్సువాడ నియోజకవర్గ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులకు, కార్యకర్తలకు కాంగ్రెస్ నాయకులు ఏనుగు రవీందర్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన అదనపు డిప్యూటీ కమిషనర్

నవతెలంగాణ-కంఠేశ్వర్



నూతన సంవత్సరం సందర్భాన్ని పురస్కరించుకుని నూతన కలెక్టరేటు కార్యాలయంలో నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతును నిజామాబాద్ అదనపు డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ (లా అండ్ ఆర్డర్) జయ్ రామ్ అదనపు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏఆర్) గిరిరాజు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నోట్‌బుక్స్ అందించి తన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ ఏసీపీ కిరణ్ కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శ్రీశైలం, సిఐలు, ఎస్‌ఐలు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం పోలీస్ కార్యాలయంలో నిజామాబాద్ అదనపు డిప్యూటి పోలీస్ కమిషనర్ (లా అండ్ ఆర్డర్) ఎస్.జయ్ రామ్‌కు నోట్‌బుక్స్, పుష్పగుచ్ఛాలు ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సిటిసి ఏసిపి టిఎస్. శ్రావణ్ కుమార్, నిజామాబాద్, బోధన్, ట్రాఫిక్, సిసిఎస్, టాస్క్ ఫోర్స్, ఏసీపీలు ఎమ్. కిరణ్ కుమార్, కె.ఎమ్. కిరణ్ కుమార్, నారాయణ, కె.రాజశేఖర్ రాజు, స్పెషల్ బ్రాంచ్ సిఐ శ్రీశైలం, సిబ్బంది ఆర్మ్డ్ రిజర్వు విభాగం సిబ్బంది. సిసిఆర్‌బి సిబ్బంది, సెంట్రల్ కాంప్లైంటు సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

నిజామాబాద్ ఆఫీసర్స్ క్లబ్ యూనియన్ సభ్యులు, రిటయిర్డు ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు, ఎగ్జిబిషన్ అసోసియేషన్ సభ్యులు, బందన్ బ్యాంక్ సిబ్బంది, వివిధ విభాగాల అధికారులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు. వీరందరికి నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి పోలీసుల కు ప్రజల సహకారం ఎల్లవేళలా ఉండాలని, రానున్న రోజుల్లో స్నేహపూర్వకంగా వారివారి సమస్యలను పరిష్కరించుకొని సత్సంబంధాలు నెలకొల్పాలని అదనపు డిప్యూటి కమిషనర్ కోరారు.

స.హ.చట్టం పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో

నూతన సంవత్సర వేడుకలు



కామారెడ్డి : నూతన సంవత్సర వేడుకలు..



లింగంపేట్ : ప్రశంసాపత్రం అందజేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-కామారెడ్డి/లింగంపేట్

కామారెడ్డి పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో స.హ.చట్టం పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో 2024 నూతన సంవత్సర వేడుకలను సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఎం.ఎ.సలీం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విశిష్ట అతిథులుగా జాతీయ మహిళ సంక్షేమ సంఘ (నేషనల్ వుమెన్ అంబాసిడర్) అధ్యక్షురాలు శిభరణి, రాష్ట్ర సలహాదారులు మొహమ్మద్ జహంగీర్, అజీత్ ఖాన్, హెచ్ఆర్‌సీ తెలంగాణ రాష్ట్ర సంఘం చైర్మన్ మహమ్మద్ సాహిల్ ఖాన్, ప్రత్యేక అతిథులుగా సహ చట్ట పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు ఎం.రాజన్న, రాష్ట్ర ముఖ్య సలహాదారులు డాక్టర్ పుట్ట మల్లికార్జున్, జోనల్ అధ్యక్షులు సిర్గపల్లి ప్రదీప్ కుమార్, కార్యదర్శి లికెల రాజు, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు శివపూజ లింబయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వి.భాస్కర్, జిల్లా ప్రతినిధులు మదర్ భాష, రతన్ కుమార్, చిన్నస్వామి, వడ్ల శీను, సుదర్శన్, అన్వర్‌గౌరీ, బట్టు శ్రీనివాస్, డైరీ లింగం, సి.హెచ్.గంగయ్య, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

స.హ.చట్టం ఆధ్వర్యంలో ప్రశంసాపత్రం..

లింగంపేట్ : స.హ.చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించినందుకు లింగంపేట మండలంలోని పర్మళ్ళ గ్రామానికి చెందిన లెగ్గల రాజుకు సోమవారం జిల్లా కేంద్రంలో స.హ.చట్టం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రశంసాపత్రాన్ని అందజేశారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో నూతన సంవత్సరం సందర్భంగా సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు.

అనంతరం ఆర్టీఐ ద్వారా ప్రజలను చైతన్యం చేసి, సామాజిక సేవా కార్యక్రమాలకు ముందుకు నడిపిస్తున్నందున, జిల్లా మొత్తంలో ఎన్నో ఆర్టీఐ అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్యం చేస్తున్నందుకు గానూ సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ-2005 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేగ్గేల రాజుకు ఉత్తమ ఆర్టీఐ ఆక్టివిస్టుగా రాష్ట్ర అధ్యక్షులు రాజన్న, రాష్ట్ర డైరెక్టర్ సలీమ్ జిల్లా కమిటీ సభ్యులు ప్రశంసాపత్రం అందజేశారు. మరిన్ని కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు.

ఎడపల్లిలో రైల్వేస్టేషన్‌ను పునరుద్ధరించాలి

- అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా కార్యదర్శి గుమ్మల గంగాధర్

నవతెలంగాణ-ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంలో గల రైల్వేస్టేషన్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా కార్యదర్శి గుమ్మల గంగాధర్ ఆధ్వర్యంలో ఎడపల్లి పాత బస్టాండ్ సమీపంలోని ధర్నాచౌక్‌లో దీక్ష చేపట్టారు. ఈ దీక్ష సోమవారానికి రెండవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఎడపల్లిలో రైల్వేస్టేషన్‌ను పునరుద్ధరించాలని పలుమార్లు సంబంధిత అధికారులకు, పాలకులకు విన్నవించినా పట్టించుకోవడంలేదని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే బోధన్ ఆర్‌డిఓకు రైల్వే అధికారులకు వినతిపత్రాన్ని, అలాగే ఎంపి ధర్మపురి అరవింద్‌కు వినతి పత్రాన్ని సమర్పించినట్టు నాయకులు తెలిపారు. ఎడపల్లి శక్కర్‌నగర్ రైల్వేస్టేషన్‌ను పునర్నిర్మాణం చేస్తే ప్రజలతోపాటు ఉద్యోగులు, చిరువ్యాపారులకు, విద్యార్థులకు రవాణా సౌకర్యం ఎంతో బాగుంటుందన్నారు. దీక్షలో కూర్చున్న వారిలో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా కార్యదర్శి గుమ్మల గంగాధర్, షేక్ నజీర్, శ్రీపతి మల్లేష్, కాశ రవి, నారాయణ, సిద్ధ పోశెట్టి, వైద్యనాథ్, ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు.



దీక్షలో పాల్గొన్న నాయకులు

మహార్ అమరవీరులకు నివాళి

నవతెలంగాణ-కామారెడ్డి

జిల్లా కేంద్రంలోని మహార్ వీరుల అమరవీరుల స్థూపానికి కామారెడ్డి నాయకులు సోమవారం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 205 సంవత్సరాల క్రితం పేశ్వా రాజులు భారతదేశంలో బడుగు, బలహీన వర్గాలను సామాజిక అణచివేతకు గురి చేస్తూ దాడులు చేస్తున్న క్రమంలో 28 వేల పీశ్వ రాజుల సైన్యాన్ని ఓడించి మట్టుపెట్టిన 500 మంది మహారవీరులు వారి త్యాగానికి గుర్తుగా ప్రతి సంవత్సరం జనవరి 1న వాళ్ళ త్యాగాలను గుర్తు చేసుకుంటూ అమరవీరులకు నివాళులు అర్పించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆయన ఉన్నన్ని రోజులు బీమా కోరేగావ్‌లో ఉన్న అమరవీరుల స్థూపాన్ని సందర్శించి వాళ్ళ త్యాగాలను స్మరించుకుంటూ నివాళులర్పించేవారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అమర వీరుల త్యాగాలను స్మరించుకుంటూ వాళ్ల చరిత్రను చాటి చెబుతూ మహనీయుల త్యాగాలను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షులు మద్దెల బాగయ్య, పాత రాము, వడ్లూరు మాజీ సర్పంచ్ రాములు, కిషన్, జగ్గ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



నివాళి అర్పిస్తున్న నాయకులు

నిరుపేద దళిత కుటుంబానికి రూ.5వేలు అందజేత




ఆర్థికసాయం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-పిట్లం

మండల కేంద్రంలోని నిరుపేద దళిత కుటుంబానికి చెందిన జంగం రామయ్య ఆదివారం రాత్రి మృతి చెందడంతో ఆయన అంత్యక్రియలకు గానూ కుటుంబ సభ్యులకు పత్తి సంతోష్ సహకారంతో రూ.5వేల నగదును అందజేసినట్లు కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్‌లీడర్ బొడ్ల రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పత్తి సంతోష్ నిరుపేదలకు ఆపత్కాలంలో చేయూతనిస్తూ అండగా నిలబడుతున్నారని కొనియాడారు. చేయూతనివ్వడమే కాకుండా పలు స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తూ పేద కుటుంబాలకు అండగా నిలుస్తున్నారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ దాకూరి వెంకట్‌రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గుర్రం బాలరాజ్, శ్రీరాములు, బాలు, గంగారాం, రాజు, అజీమ్, చిలుపులి హన్మాండ్లు, అంజి, రాజు తదితరులు పాల్గొన్నారు.

విజయభేరి అవార్డు 2023ను అందుకున్న డాక్టర్ బాలు



నవతెలంగాణ-కామారెడ్డి

తన సేవలను గుర్తించి తనకు విజయ భేరీ అవార్డు ఇచ్చినందుకు వాసవీ క్లబ్ బిట్టర్ నేషనల్ నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని డాక్టర్ బాలు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సేవలను ఎల్లప్పుడూ ఇలాగే కొనసాగిస్తానని అన్నారు. కామారెడ్డి వాసవీ క్లబ్ అధ్యక్షుడిగా 2023వ సంవత్సరంలో సామాజిక సేవా కార్యక్రమాలు, తలసేమియా చిన్నారుల కోసం ప్రాణాలను కాపాడడం కోసం 1900ల యూనిట్ల రక్తాన్ని అందజేసినందుకు గానూ తనకు విజయభేరి అవార్డు 2023ను విజయవాడలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా అందజేశారని ఆయన తెలిపారు. ఈ అవార్డుకు ఎంపిక చేసినందుకు వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షురాలు పాలకుర్తి గాయత్రి, వాసవీ క్లబ్స్ పర్మినెంట్ ప్రాజెక్టుల కమిటీ చైర్మన్ యాద నాగేశ్వరరావు, ఇంటర్నేషనల్ వాసవీ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఇరుకుల్ల రామకృష్ణకు, రక్తదానం చేసిన రక్తదాతలకు, సహకరించిన మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు. 2024వ సంవత్సరంలో కూడా రక్తదాన శిబిరాలను నిర్వహిస్తామని, ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేయడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నామని వాసవి క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ బాలు తెలియజేశారు.

బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షునిగా సింగడి పాండు



నవతెలంగాణ-బోధన్

బహుజన సమాజ్ పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులుగా సాలురా మండల కేంద్రానికి చెందిన సింగడి పాండును నియమించారు. ఆదివారం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జిల్లా అధ్యక్షునిగా సింగడి పాండుకు బాధ్యతలు అప్పగించినట్లు ఆయన తెలిపారు. సింగడి పాండు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్థాపించిన స్వేరోస్ నెట్వర్క్‌లో చురుకుగా పాల్గొని గురుకుల పాఠశాలలో సమస్యలపై ఉద్యమించారు. దాంతో అంబేద్కర్ ఆశయాలతో, రాజ్యాంగ విలువలతో ఉన్న బహుజన సమాజ్ పార్టీ ఆశయాలకు ఆకర్షితులై ఆయన బిఎస్పిలో చేరారు. అనంతరం 2018లో బోధన్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బీఎస్పీ పార్టీ నుండి పోటీ చేసి ఓడిపోయారు. 2023లో సైతం ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం వచ్చిన మరో వ్యక్తికి ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇప్పించి ఆయన గెలుపు కోసం గ్రామగ్రామాన తిరిగి ప్రచారం నిర్వహించారు. ఆయనకు జిల్లా అధ్యక్షునిగా పార్టీ అధిష్టానం నియమించడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు.

4న సలాబత్పూర్ ఆంజనేయస్వామి హుండీ లెక్కింపు

నవతెలంగాణ-మద్నూర్

మూడు రాష్ట్రాల సరిహద్దులో గల మద్నూర్ మండలంలోని సలాబత్పూర్ ఆంజనేయస్వామి ఆలయ హుండీ లెక్కింపును ఈ నెల 4న నిర్వహించనున్నట్లు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీధర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమానికి ఆలయ కమిటీ పాలకవర్గం సభ్యులు, సర్పంచ్, ఎంపీటీసీ, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై లెక్కింపులో పాల్గొనాలని ఆలయ అధికారులు కోరారు.

త్రిలింగ రామేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండలంలోని తాండూర్ గ్రామంలో గల త్రిలింగ రామేశ్వర ఆలయంలో సోమవారం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. నూతన సంవత్సరం ప్రారంభం కావడంతో దేవాలయంలో భక్తుల రద్దీ కొనసాగింది. పురాతన పేరుగాంచిన దేవాలయమైనందున భక్తుల రద్దీ పెద్ద సంఖ్యలో కొనసాగింది.

79 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా నిజామాబాద్, ఆర్మూర్ బోధన్ డివిజన్ పరిధిలో మొత్తం 79 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు అయినట్టు నిజామాబాద్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ జయరాం సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా మొత్తం 750 మంది పోలీస్ సిబ్బంది విధులు నిర్వహించారన్నారు. అదనపు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, ముగ్గురు ఏసీపీలు, 10 మంది సిఐలు, ఎస్సైలు 32 మంది, నాలుగు స్పెషల్ పార్టీలు, పోలీస్ సిబ్బంది విధులు నిర్వహించారని తెలిపారు. నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలో ఎక్కడ కూడా ఎలాంటి ఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకున్నారని చెప్పారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నిజామాబాద్

4

మంగళవారం | జనవరి 02, 2024 | www.navatelangana.com

కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఈ పంచాయతీ ఆపరేటర్లు



నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ఈ పంచాయతీ ఆపరేటర్లు కలెక్టర్, డిపిఓ జయసుధ ని కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపి బుక్కులు, పెన్నులను అందించారు. కార్యక్రమంలో ఈ పంచాయతీ అధ్యక్షులు డిపిఎం అంబాల నరహరి, చందన్, శ్రీహరి, ప్రసాద్, రాజశేఖర్, సతీష్, ప్రశాంత్, శివాజీ, సురేష్, కిరణ్, నితీష్ పాల్గొన్నారు.

మల్లన్న జాతర ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని బషీరాబాద్ గ్రామంలో కొనసాగుతున్న మల్లన్న జాతర సందర్భంగా ఆలయంలో సర్పంచ్ సక్కారం అశోక్ ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం జాతర ఉత్సవాల సందర్భంగా ఉదయం బోనాల ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద స్వామివారి కల్యాణాన్ని కన్నుల పండుగగా నిర్వహించి, జాతర ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులకు గ్రామస్తులకు అన్న వితరణ చేశారు. కార్యక్రమంలో అర్చకులు కృష్ణ పంతులు, మహేష్, నారాయణ, రాజు యాదవ్, అబ్బాస్ యాదవ్, ముత్తెన్న సుమన్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సరం సందర్భంగా చర్చిల్లో ప్రత్యేక ఆరాధనలు

- చిన్నపిల్లల మధ్య కేక్ కటింగ్



చర్చిలో ప్రార్థనలు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని పలు గ్రామాల్లో చర్చిల్లో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ప్రత్యేక ఆరాధనలు సోమవారం నిర్వహించారు. మండలంలోని అర్గుల్, జక్రాన్‌పల్లి, తొర్లికొండ, బ్రాహ్మణపల్లి, మునిపల్లి పడకల్ కొలిప్యాక్ తదితర గ్రామాల్లో క్రైస్తవులు ఉదయం నుంచే ప్రత్యేక ఆరాధనలు నిర్వహించారు. మండల కేంద్రంలోని సిఎస్ఐ చర్చిలో నూతన సంవత్సరంలో ఏ విధంగా జీవించాలి, ఎటువంటి బాధ్యతలు, పనిచేయాలి పలు అంశాల పైన పాస్టర్ శశి ప్రకాష్ ప్రసంగించారు. అనంతరం చిన్న పిల్లలతో కేక్ కట్ చేసి ప్రతి ఒక్కరికి స్వీట్ తినిపించారు. కార్యక్రమంలో ఎజ్కేల్ పాస్టర్ దంపతులు సంఘ నాయకులు మహిళలు చిన్నపిల్లలు తదితరులు పాల్గొన్నారు

బాసర అమ్మవారిని దర్శించుకున్న అర్బన్ ఎమ్మెల్యే



నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

బాసర అమ్మవారిని దర్శించుకున్న అర్బన్ శాసనసభ్యులు ధన్‌పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్‌పాల్ సూర్యనారాయణ సోమవారం బాసర అమ్మవారిని దర్శించుకొని ఈ సందర్భంగా వేద పండితులు ఆశీర్వదించారు. అమ్మవారి కృపకు నిరంతరం సేవ కార్యక్రమాలు నిర్వహించే సూర్యనారాయణ ని ఆశీర్వదించి సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఉట్నూర్

2023 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2024కు స్వాగతం పలుకుతు ప్రజలకు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరు సఖసంతోషాలతో ఉండాలని, ప్రభుత్వ పథకాలు అర్హులకు అందించేల అధికారులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. ఈ సంవత్సరంలో అందరికి మంచిగాలని ఆకాంక్షించారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

నవతెలంగాణ-నార్నూర్

ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలను యువత, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. పాత సంవత్సరానికి వీడ్కోలు పలికి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. సోమవారం మండలంలోని జామడ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థినులతో కలిసి కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. ఆయా గ్రామాల్లో యువత కేక్‌కట్ చేసి నూతన నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఇదిలా ఉంటే అటూ ఎటువంటి సంఘటనలు జరగకుండా పోలీసులు ముందుగా సూచనలు చేశారు.

ఘనంగా భీమా కోరేగావ్ విజయ దివస్

నవతెలంగాణ-నార్నూర్

మండలంలోని భోపాపూర్ గ్రామంలో సోమవారం భీమా కోరేగావ్ విజయోత్సవ దినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కనక సేవంత ప్రభాకర్ భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అప్పటి యుద్ధంలో అసువులు బాసిన 500 మంది మహర్ వీరుల సేవలను గుర్తు చేస్తూ వారికి ఘన నవాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు బామ్నే రాజు, విద్యాన్, దుత్‌రాజ్ మధుకర్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి : మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద దళితుల ఆధ్వర్యంలో భీమా కోరేగావ్ శౌర్య దివస్‌ను జరుపుకున్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కొరెగావ్ పోరాటాన్ని పాఠ్యాంశంలో పొందుపరిచాలని డిమాండ్ చేశారు. దళితులు చేసిన పోరాటం భావి తరాలకు అందుతుందని పేర్కొన్నారు. అనంతరం కవ్వాలి, కచేరి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లహుదాస్, మనోహర్, శివాజీ, వెంకట్ రావ్, ఉత్తం పాల్గొన్నారు.

నేడు ఉపాధి హామీపై ప్రజా వేదిక

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

మండలంలో 1 ఏప్రిల్ 2022 నుంచి 31 మార్చి 2023 వరకు జరిగిన ఉపాధి హామీ పనులపై మంగళవారం ప్రజావేదిక నిర్వహిస్తున్నట్టు ఆ శాఖ ఏపీఓ జాదవ్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మొత్తం రూ.7.16 కోట్ల పనులపై ఇటీవలే సామాజిక తనిఖీ బృందం గ్రామసభలు నిర్వహించిందన్నారు. మంగళవారం ఉన్నతాధికారుల సమక్షంలో ప్రజావేదిక నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

రైతు బిడ్డ నుంచి రాజకీయాల్లోకి..

- జహీరాబాద్ బరిలో ప్రముఖ శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డి
- సమాజ సేవలో ముందంజ
- పలువురు చేత ప్రశంసలు
- సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వస్తున్నానని వెల్లడి

నవతెలంగాణ-లింగంపేట్

గ్రామీణ ప్రాంత ప్రజలు రోగాల బారిన పడకుండా ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించిన అపర భగీరథుడు ప్రముఖ శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డి. సామాజిక సేవ కార్యక్రమంతో పాటు అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతూ కరోనా కష్టకాలంలో ప్రపంచమంతా అల్లాడుతుంటే వ్యాధి నిరోధకానికి టీకాలకు సంబంధించిన ముడిసరుకు తన సొంత కంపెనీలో తయారు చేసి ఇతర దేశాలకు ఎగుమతిచేసి వేలాదిమంది ప్రాణాలు కాపాడిన మహానుభావుడు. ప్రపంచ దేశాలు ఆయన చేసిన గొప్పతనాన్ని ప్రశంసించి ప్రస్తుతం జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో రాజకీయ రంగంలోకి అడుగుపెడుతున్నారు ప్రముఖ శాస్త్రవేత్త, సామాజిక సేవా కార్యకర్త పైడి ఎల్లారెడ్డి. ఈ సందర్భంగా నవతెలంగాణతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు.

జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతవాసులు కలుషిత నీరు తాగి రోగాల బారిన పడకుండా శుద్ధి జలాన్ని అందించి అపర భగీరథుడుగా పేరు తెచ్చుకున్నారు. కామారెడ్డి జిల్లాలోని తాడ్వాయి మండలం దేవాయిపల్లి గ్రామానికి చెందిన సాధారణ మధ్యతరగతి కుటుంబానికి చెందిన పైడి ఎల్లారెడ్డి ప్రాథమిక విద్యాభ్యాసం అక్కడే కొనసాగింది. అనంతరం కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదివి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి రసాయన శాస్త్రంలో మాస్టర్ డిగ్రీ పొంది, ఎల్ఎల్‌బీ పూర్తి చేశారు. భారత ప్రభుత్వం ఇచ్చే సిఎస్ఐఆర్ సాధించి ఆలిండియా టాపర్‌గా నిలిచారు.

నేషనల్ కెమికల్ లేబరేటరీ పూణే నుంచి కార్బన్ రసాయన శాస్త్రంలో డాక్టరేట్ పొంది అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు పొందారు. జపాన్ దేశంలో నగోయా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఆయన సేవలందించారు. జపాన్ కంపెనీ టయోటా గ్రూప్ కంపెనీ 20 సంవత్సరాలకుపైగా సేవలందించి అందరి మన్ననలు పొందారు. 2005 హైదరాబాద్‌లో సఫల ఆర్గానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే ఫార్ములా కంపెనీ స్వయంగా స్థాపించి నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారు. అలాగే ఎన్నో దేవాలయాలకు పునర్ నిర్మాణం కొరకు తనవంతు సహాయ సహకారం అందిస్తున్నారు.

తన పుట్టిన గ్రామమైన దేవాయిపల్లిలో దత్తాత్రేయ ఆలయం సొంత డబ్బులతో నిర్మించి గ్రామస్తులతో పాటు అందరి మన్ననలు పొందారు. కరోనా విపత్కరకాలంలో వ్యాక్సిన్ తయారు కొరకు ముఖ్యమైన ముడి సరుకులు ఇతర దేశాలకు అందించి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు.



కుట్టు మిషన్లు అందజేస్తున్న పైడి ఎల్లారెడ్డి



పరీక్ష అట్టలు అందజేస్తున్న ఎల్లారెడ్డి

మార్పు కోసం ఒక్క అడుగు ముందుకు..

మార్పు కోసం ఒక్క అడుగు ముందుకు అనే నినాదంతో జిల్లా వ్యాప్తంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి పలువురు మన్ననలు పొందారు. పార్లమెంట్ పరిధిలో గ్రామీణ ప్రాంత ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో స్వచ్ఛమైన తాగునీరు అందించాలని తన సొంత డబ్బులతో బాన్సువాడ, వర్ని, నాగిరెడ్డిపేట్, లింగంపేట్. ఎల్లారెడ్డి, తాడ్వాయి, గాంధారి, నిజాంసాగర్, పిట్లం, జుక్కల్, మద్నూర్‌తో పాటు మారుమూల గ్రామాల్లో వందకుపైగా నీటి శుద్ధి ప్లాంటేషన్లను సొంత డబ్బులతో ఏర్పాటు చేసి ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందిస్తున్నారు.

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సరస్వతి శిశు మందిరంలో తన సొంత డబ్బులతో తరగతి గది నిర్మించారు. భిక్కనూరు సౌత్ క్యాంప్ అభివృద్ధికి విశేష కృషి చేశారు. సౌత్ క్యాంపులో తాగునీరు అధికంగా ఉండడం వల్ల సోలార్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి విద్యార్థుల మన్ననలు పొందారు. కులమతాలు తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలకు ఆలయ నిర్మాణాలు విగ్రహాల ఏర్పాటు తన వంతు సహాయ సహకారం అందిస్తున్నారు. అలాగే పలు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు యూనిఫామ్‌లు, స్కూల్‌కు బెంచీలతో పాటు జిల్లా పరిధిలోని పాఠశాలకు వెళ్లే విద్యార్థిని విద్యార్థులకు రవాణా సౌకర్యం స్తోమత లేకపోవడంతో తన సొంత డబ్బులతో బస్సు పాసులు ఇప్పించారు. పేద మధ్యతరగతి విద్యార్థులు పదవ తరగతి, ఇంటర్మీడియట్ స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారికి నగదు ప్రోత్సాహకం అందిస్తూ ఉన్నత విద్యను అందిస్తున్నారు.

నిజామాబాద్‌లో కొకైన్ కలకలం

- ఎండీఎంఏ మత్తు పదార్థాలు స్వాధీనం
- ఇద్దరి అరెస్ట్
- వివరాలు వెల్లడించిన నిజామాబాద్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ జయరాం



వివరాలను వెల్లడిస్తున్న అడిషనల్ డీసీపీ జయరాం

నవతెలంగాణ-కంఠేశ్వర్/డిచ్‌పల్లి

నిజామాబాద్ జిల్లాలో తొలిసారి కొకైన్ తో పాటు ఎండీఎంఏ లాంటి మత్తు పదార్థాలు పోలీసులకు చిక్కాయి. ప్రధానంగా మెట్రోపాలిటన్ ప్రాంతాలకు పరిమితమైన డ్రగ్స్ నిజామాబాద్‌లో పట్టుబడడం కలకలం రేపింది. సోమవారం నిజామాబాద్ డిప్యూటీ పోలీసు కమిషనర్ జయరాం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. గత నెల 31న నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి మండలం నడిపల్లి తండా వద్ద విశ్వసనీయ సమాచారం మేరకు నిజామాబాద్ టాస్క్ ఫోర్స్ ఏసీపీ రాజశేఖర్ రాజు, సిబ్బంది వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కోనసీమ జిల్లాకు చెందిన ద్వారంపూడి విక్రమ్, పల్నాడు జిల్లా చిలుకలూరి పేట మండల కేంద్రానికి చెందిన షేక్ ఖాజా మొయినుద్దీన్ అనే యువకులు కారులో ప్రయాణిస్తుండగా తనిఖీలు చేశారు. వారి వద్ద కారు డాష్ బోర్డులో 3 ప్లాస్టిక్ పాలిథిన్ తెల్లటి కవర్లు వుండి మరొక ట్రాన్స్పరెంట్ ప్లాస్టిక్ కవర్లో తెల్లని కోన్ ఆకారంలో గల ముక్క, డిక్కీలో మూలకు మరో చిన్న ప్యాకెట్లు ఉన్నాయి. వాటిని క్లూస్ టీం సిబ్బంది పరిశీలించి చూడగా 3 ప్లాస్టిక్ పాలిథిన్ తెల్లటి కవర్లలో ఉన్నదానిని ఎండీఎంఏ అనే డ్రగ్, మరొక ప్యాకెట్‌లో కోను ఆకారంలో ఉన్న తెల్లటి ముద్దను కొకైన్ గా గుర్తించారు. అలాగే కారు వెనుక భాగంలో దొరికిన ప్యాకెట్‌లో గంజా పొడగా గుర్తించారు. వాటిని బరువు తూయగా ఎండీఎంఏ డ్రగ్ 3.2 గ్రాములుగా, కొకైన్ ను 12.3 గ్రాములుగా, గంజా పౌడర్ 3.1 గ్రాములుగా ఉంది. ఇవన్నీ ఢిల్లీకి చెందిన రాహుల్ అనే వ్యక్తి ద్వారా ఢిల్లీ లోని మైక్ అనే వ్యక్తి నుండి తీసుకుని న్యూ ఇయర్ కోసం అతని స్నేహితులతో కలిసి తీసుకుందాం అని కారులో తెచ్చుకుంటున్నారని తెలుపగా వారిని అదుపులోకి తీసుకుని విచారించినట్లు డీసీపీ తెలిపారు. వారి వద్ద నుంచి స్కోడా కారు, మత్తు పదార్థాలు, సెల్ ఫోన్లు సీజ్ చేశారు. పోలీసు కమిషనర్ కల్మేశ్వర్ ఆదేశాల మేరకు తొలిసారి జిల్లాలో డ్రగ్స్ పట్టుకోవడంలో నిజామాబాద్ ఏసీపీ కిరణ్ కుమార్, టాస్క్ ఫోర్స్ ఏసీపీ రాజశేఖర్ రాజు, ఇన్‌స్పెక్టర్లు అజయ్ బాబు, అంజయ్య, వారి సిబ్బంది, డిచ్‌పల్లి సిఐ కె.కృష్ణ, ఎస్ఐ మహేష్, సిబ్బంది రాము, సతీష్, రాజేశ్వర్, సర్దార్ సందీప్, సుధాకర్‌ను అడిషనల్ డీసీపీ జయరాం అభినందించారు.



పట్టుకున్న మత్తపదార్థాలు

నూతన సంవత్సర వేళ కవి సమ్మేళనం

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

ఆదిలాబాద్ ఐత్వారం ముచ్చటలో భాగంగా పట్టణానికి చెందిన ప్రముఖ కవి డా.ఉదారి నారాయణ నివాసంలో నూతన సంవత్సర కవిసమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా సందర్భానికి తగ్గట్టుగా నూతన సంవత్సర శోభలో అందరి జీవితాలు విరబూయాలని కవులు కాంక్షించారు. కార్యక్రమంలో ఐత్వారం ముచ్చట్లు కవులు, కవయిత్రిలు బాబన్న, గంగన్న, వీరన్న, త్రివేణి, అకీరా, నిమ్మల ప్రశాంత్, రిజ్వాన్, శైలజ, సాయిప్రియ, విజయ, ఇందిరా పాల్గొన్నారు.

నూతన లక్ష్యాలను నిర్దేశించుకుని పనిచేయాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

నూతన లక్ష్యాలను నిర్దేశించుకుని పోలీసులు పనిచేయాలని ఎస్పీ సురేష్ కుమార్ అన్నారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్ కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారులతో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన సంవత్సరం పోలీసు శాఖలో ఎన్నో నూతన ఒడవడికలను, ఆధునాతన సాంకేతికతను అందించడమే కాకుండా సిబ్బంది పూర్తి స్థాయి విధి నిర్వహణకు ఎంతో దోహద పడిందన్నారు. బేసిక్ పోలీసింగ్ విధానాన్ని అవలంబిస్తూ ప్రజలకు మరింత చేరువ కావాలన్నారు. వ్యక్తిగత, వృత్తిపరంగా నూతన లక్ష్యాలను నిర్దేశించుకుని పని చేయాలన్నారు. తరచూ ఒత్తిడితో కూడిన పరిస్థితుల్లో చేసే పనితో పాటు ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాబోవు ఎన్నికలకు అధికారులు, సిబ్బంది సన్నద్ధంగా ఉండాలని సూచించారు. ఆసిఫాబాద్, కాగజ్‌నగర్, డీసీఆర్బీ డీఎస్పీలు ఎం.వెంకట రమణ, కరుణాకర్, రమేశ్, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

రాజీవ్ ఆరోగ్యశ్రీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రాజీవ్ ఆరోగ్యశ్రీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సోమవారం ఎమ్మెల్యే పాయల శంకర్‌కు తెలంగాణ రాజీవ్ ఆరోగ్యశ్రీ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు వినతిపత్రాన్ని అందజేశారు. 2024 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యేకు పూలమొక్కను అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం, ఆయుష్మాన్ భారత్ పథకంలో తామంతా ప్రభుత్వ, ప్రయివేట్ ఆస్పత్రుల్లో సుమారు 1400 మంది ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నామని అన్నారు. గత 15 సంవత్సరాలుగా అవుట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్నామని తెలిపారు. పేదప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్య సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నామని తెలిపారు.

ప్రస్తుతం ఉన్న వేతనాలు చాలా తక్కువగా ఉన్నాయని అన్నారు. నిత్యావసర సరుకుల ధరలు పెరిగాయాని అన్నారు. కాని తమ వేతనాలు పెరగడం లేవని అన్నారు. ఆరోగ్యమిత్రలకు కనీస వేతనం రూ.28వేలు, ఆఫీస్ అసోసియేట్, టీం లీడర్స్‌కు కనీసవేతనం రూ.35వేలు, జిల్లా మేనేజర్‌కు కనీస వేతనం రూ.45వేలతో పాటు టీఏ, డీఏ సౌకర్యం కల్పించాలని కోరారు. అవుట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి ట్రస్ట్ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఆరోగ్యశ్రీ సిబ్బంది. విశ్వనాథ్, వ్యాస్, రవీందర్, ఉల్లాస్, భీంరావు ఉన్నారు.

గోండ్వనా యువశక్తి జై మహంకాళి యూత్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

గోండ్వనా యువశక్తి జై మహంకాళి యూత్ నూతన కమిటీ సోమవారం ఎన్నుకున్నారు. ఆదిలబాద్ రూరల్ మండలంలోని పందిరిలోద్ది గ్రామంలో గొండ్వనా యువశక్తి జై మహంకాళి యూత్ నూతన కమిటీనీ ఎన్నుకోడం జరిగింది. అధ్యక్షులు ఎర్మ జంగుబాపు, ఉపాధ్యక్షులుగా ఉయిక తుకారాం, ప్రధాన కార్యదర్శి తోడసం భీమ్‌రావు, కోశాధికారి కుమ్ర మంతు, గితచారి సిడం సాయికుమార్, ఐదు గురు నాయకులతో కమిటీ ఏకగ్రీవంగా ఎనుకోవడం జరిగిందన్నారు .యువత 2024 సంవత్సరంలో అనుకున్న లాక్షలను సాధన కొరకు కృషి చేయాలని ఎలాటి మత్తు పదార్థాలకు బానిస కాకూడదని సూచించారు.